పోరాట యోధుడు పండుగ సాయన్న

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 10 : బహుజనుల కోసం పోరాడిన యోధుడు పండుగ సాయన్న అని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రీన్ బెల్ట్‌లో పండుగ సాయన్న విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా బహుజన సమాజం కోసం పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు నేటితరం యువత అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గంధాలయ సంస్థ మాజీ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మూడా మాజీ చైర్మన్ వెంకన్న, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, కౌన్సిలర్ గణేశ్, అనంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శివరాజ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించాలి..

హన్వాడ, డిసెంబర్ 10 : భక్తిభావాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లబాయి తండాలో తుల్జాభవాని అమ్మవారి ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, రాఘవులు, నాయకులు జంబులయ్య, మాధవులు, బాల క్రిష్టయ్య, నాగన్న, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

దళితబంధు పథకాన్ని పునరుద్ధరించాలి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, డిసెంబర్ 10 : బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళితబంధు పథకంతో ఎంతో మంది దళితులు లబ్ధిపొందారని మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి అన్నారు. చిన్నచింతకుంట మండలం గూడూరుకు చెందిన కురుమూర్తి సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో దళిత బంధు పథకం మంజూరు కాగా, మొబైల్ షాప్ పెట్టుకున్నాడు. ఈ సందర్భంగా మంగళవారం అన్నాసాగర్‌లో ఆలను కలిసి మొబైల్ షాపుపై ముద్రించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆల వెంక టేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ సర్కారులో కులవృత్తులకు ఎంతో ప్రాధాన్యత ఉండేదని, నేడు రేవంత్ సర్కారు వాటినన్నింటినీ నిర్వీర్యం చేస్తున్నదన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో జైలుశిక్ష

దామరగిద్ద, డిసెంబర్ 10 : మండలంలోని మల్‌రెడ్డిపల్లికి చెందిన వ్యక్తి మద్యం తాగి ద్విచక్రవాహనాన్ని నడిపిన కేసులో రెండురోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై రాజు తెలిపారు. గత నెలలో రోడ్డుపై తనిఖీలు నిర్వహిస్తుండగా జడల మధు మద్యంతాగి వాహనాన్ని నడిపిన కేసులో మంగళవారం కోర్టుకోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ రెండురోజుల జైలు శిక్ష విధించారని ఎస్సై తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Rachala Suresh S/o Rachala Kondanna, aged 34 years, Occ: Agriculture, R/o H.No.5-50, Koukuntla Village and Mandal, Mahabubnagar Dist, **Applicant / Borrower/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage)పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయ గలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of residential house No.5-50,total extent 132.44 Sq.yards, mangalore tile plinth area 273.71sq.fts., situated within the limits of Koukuntla Village & Mandal, Mahabub nagar Dist,
హద్దులు : East :12 ft road, **West:** House of Koneganti Ananthamma, **North:** 12 ft. road,**South:** House of Buragalla Sailu.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,Thirupathaiah S/o Veerachary, aged 32 years, Occ:Business, R/o H.No1-77, Gudigandla Village, Makthal Mandal Narayanapet Dist, **Applicant / Borrower/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage)పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయ గలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of residential house plot No.20, total extent 209.72. Sq.yards,in sy.nos.135/1/Lu,135/1Voo2, 135/1 Voo1,135/1Voo, situated within the limits of Malleboinpally Village, Jadcherla Mandal,Mahabubnagar Dist,
హద్దులు : East : 30 ft road, **West:** plot no.21,**North:** Road, **South:** plot no.19.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.234 of 2024
Between
SHIRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... **Disputant**
And
P. Venkatramulu and others ... **Opponents**
To
NOTICE
1. P. Venkatramulu S/o Pasula Gopal, aged 45 years,Occ: Business, R/o H.No.1-24, Dharmapur Vg., Mahabubnagar Mdl., and Dist.,
2.Bhoothur Ravindar Reddy, S/o B. Narayan Reddy, aged 56 years, Occ: Business, R/o H.No.3-12, Dharmapur Vg., Mahabub nagar Mdl., and Dist., ...**Opponents 1, 2**
Claim for Recovery of Rs. 7,29,673/- (Rupees Seven Lakhs twenty nine thousands Six hundred seventy three only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **28-12-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.306 of 2024
Between
SHIRIRAM CHITS (P) LTD.
BR. Mahabubnagar ... **Disputant**
And
P. Chandra Nandan and others ... **Opponents**
To
NOTICE
1. P. Chandra Nandan S/o P. Chandra Vishnu, aged 43 years, Occ: Business, R/o H.No.3-100, New Cristan Colony, Near Venkateshwara Colony, Jadcherla Mdl, Mahabubnagar Dist.,
2. Zakir Hussain S/o Khaja Hussain, aged 42 years, Occ: Business, R/o H.No.12-41, Darabai Gutta, Azizya Masjid, Kaverammapeta, Jadcherla Mdl, Mahabubnagar Dist.,
3. Md. Ameeruddin S/o Md. Jabbar, aged 50 years, Occ: Business, R/o MIG-28, APHB Colony, Jadcherla, Mahabubangar Dist.
...**Opponents 1 to 3**
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **28-12-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **SIRAJ UNNISA** W/o **LATE ABDUL NABI**, Age 82 years, Occ: House wife, shall hence forth be known as **SIRAJ NABI** W/o **LATE ABDUL NABI**, H.No. 12-73, Station Road, Kothakota town (M), Wanaparthy Dist. Purpose of correction for renewal of **Passport No. H4365816, Cell: 9440416680.**

CHANGE OF NAME
I, **MOHAMMED ABDUL HAMEED** S/o **MOHAMMED KHAJA,** R/o H.No. 5-7-30/1/C, Masdoos Nagar Mahabubnagar Town & Dist., My old name is **ABDUL HAMEED** S/o **MOHAMMED KHAJA,** I have Changed my name as **MOHAMMED ABDUL HAMEED** S/o **MOHAMMED KHAJA.**

WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముసాపేట : క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అడ్డాకులలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

దేవరకద్ర : తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మార్పంటే విగ్రహాలను మార్చడమేనా?

- తెలంగాణ సమాజాన్ని కాంగ్రెస్ అవమానించింది
- ఏడాదిలోనే సర్కారుపై ప్రజల తిరుగుబాటు
- తెలంగాణ తల్లి ఆకృతి మార్పుపై బీఆర్ఎస్ ఆగ్రహం
- పాలమూరు, నారాయణపేటలో క్షీరాభిషేకాలు

జడ్చర్లలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మూసాపేట, డిసెంబర్ 10 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పాలకులు తీసుకునే నిర్ణయాలతో తెలంగాణ అస్తిత్వాన్ని నిర్వీర్యం చేస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహ యాదవ్, మాజీ జెడ్పీటీసీ ఇంద్రయయ్యసాగర్ అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని గాజులపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. దేవరదర్క మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి పిలుపు మేరకు మూసాపేట మండల కేంద్రం తోపాటు ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు గాజుపేటకు చేరుకొని గ్రామస్తుల తోపాటు కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో భాస్కర్, శివరాములు, చంద్రశేఖర్, రవీందర్ గౌడ్, జమీర్, రాజు, నర్సింహరెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 10 : అడ్డాకులలో తెలంగాణ తల్లి చిత్రప టానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజా గౌరీ, చంద్ర మోహన్ రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, బాలరాజు, రమేశ్, కృష్ణయ్య, రాజునాయక్, శ్రీనివాసులు, మహేశ్‌యాదవ్, కొండన్న, చంద్రకాంత్, దేవదానం, శేఖర్, రవి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, డిసెంబర్ 10 : కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ చరిత్ర తెలియదని దేవరకద్ర సహకార సంఘం చైర్మన్ డోకూర్ నరేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్రలో తెలంగాణ తల్లి చిత్రప టానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, కొండారెడ్డి, రాములుగౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, షరీఫ్, ఎండీ మజరొద్దీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, డిసెంబర్ 10 : మండల కేంద్రంలో తెలంగాణ తల్లికి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, గౌని శ్రీనివాసులు, వెంకటయ్య, సునీల్‌రెడ్డి, చంద్రశేఖర్, మల్లేశ్‌గౌడ్, శివారెడ్డి, ఇర్ఫాన్, నర్సింహులు, శాంతి కుమార్, నాసర్, బాల్‌రాజ్, వీరేశ్‌గౌడ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, డిసెంబర్ 10 : సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లిని అవమానపర్చారని బాదేపల్లి పీఏసీసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జడ్చర్లలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, జ్యోతికృష్ణారెడ్డి, శశికిరణ్, చైతన్య, లత, ఉమాదేవి, మహేశ్, నవనీత కొండల్, సతీశ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మాజీ సర్పంచులు రవీందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్, ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, పట్టణాధ్యక్షుడు మురళి, దానిష్, ఇంతియాజ్‌ఖాన్, నాయకులు నర్సింహులు, నాగిరెడ్డి, పర్మటయ్య, అంజిబాబు, శ్రీకాంత్, పార్వతమ్మ, వెంకటేశ్, విజయ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

చిన్నచింతకుంట, కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), డిసెంబర్ 10 : కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం తెలంగాణ తల్లి చిత్రప టానికి క్షీరాభిషేకం చేశారు.

సీఎం మూర్ఖత్వం..

భూత్పూర్, డిసెంబర్ 10 : తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సీఎం రేవంత్ మూర్ఖత్వమని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్రప టానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ రామకృష్ణ, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్, మాజీసర్పంచ్ సత్తూర్ నారాయణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, మురళీధర్ గౌడ్, గోప్లాపూర్, సత్యనారాయణ, అశోక్‌గౌడ్, వెంకటయ్య, తిరుపతయ్య గౌడ్, అహ్మద్, యాసిన్, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట, డిసెంబర్ 10 : కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చడాన్ని ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, కౌన్సిలర్ గురులింగప్ప అన్నారు. మంగళవారం సత్యనారాయణ చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నా జగదీశ్, నాయకులు హన్మంత్‌రెడ్డి, రాములు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో..

మద్దూర్(కొత్తపల్లి), డిసెంబర్ 10 : కొత్తపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం తెలంగాణ తల్లి చిత్రప టానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన యేడాదిలోనే తెలంగాణతల్లి విగ్రహాన్ని మార్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్యక్రమంలో రాంరెడ్డి, మాన్యప్ప, శ్రీనివాస్‌రెడ్డి, జగ్గప్ప, శివశంకర్, కన్యప్ప, వెంకటప్ప, రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ : క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కౌకుంట్లలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నారాయణపేట : మాట్లాడుతున్న విజయ్‌సాగర్

కొత్తపల్లి : క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గ్రూప్-2 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 10 : గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన నిబంధనలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన ఉండాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రీజియనల్ కోఆర్డినేటర్లు, డిపార్టుమెంటల్, రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షలు ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నిబంధనలను పాటించాలన్నారు. రెండు రోజులు మొత్తం నాలుగు సెషన్స్‌లో నిర్వహించే ఈ పరీక్షలకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎంవీఎస్ ప్రిన్సిపాల్ పద్మావతి పాల్గొన్నారు.

17న పోలింగ్ స్టేషన్ల తుది జాబితా..

గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాపై ఈనెల 12వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రచురించినట్లు తెలిపారు. ఈనెల 12న మండల స్థాయిలో ఆయా మండలాల ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. నిర్దేశిత గడువులోగా వచ్చిన అభ్యంతరాలు, ఆక్షేపణలు ఈనెల 13న పరిష్కరిస్తామన్నారు. ఈ నెల 17న తుది పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ డీపీవో పార్థసారథి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

శుభ్రత పాటించాలి..

హన్వాడ, డిసెంబర్ 10 : వంట గదులను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. మండలంలోని వేపూర్ ప్రభుత్వ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. వంట గది, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.

పకడ్బందీగా నిర్వహించాలి..

నారాయణపేట టౌన్, డిసెంబర్ 10 : జిల్లా కేంద్రంలో గ్రూప్ 2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశించారు. మంగళవారం పరీక్ష నిర్వహణపై వీసీ ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ కోసం మొత్తం 13కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 3,994 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు.

కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

సత్యనారాయణను పరామర్శిస్తున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, డిసెంబర్ 10 : మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సత్యనారాయణ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మంగళవారం గుడిగండ్లకు వెళ్లి కార్యకర్తను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటానని భరోసా కల్పించారు. చిట్టెం వెంట నాయకులు కురుమయ్య, నర్సింహరెడ్డి, జి.నర్సింహారెడ్డి, ఆనంద్, ఈశ్వర్ యాదవ్ ఉన్నారు.

లింగమయ్యకు పూజలు..

మండలంలోని రుద్రసముద్రంలో మంగళవారం జరిగిన లింగమయ్య జాతర మహోత్సవంలో చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు చిట్టెంను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఆసిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత, నాణ్యతకు మారుపేరు మలబార్

నిర్వాహకులతో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 10 : స్వచ్ఛత, నాణ్యతకు మలబార్ గోల్డ్ పేరుగలదని, సంస్థ ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షఫీ అన్నారు. మలబార్ గోల్డ్, డైమాండ్ రెండో వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని మల బ్లిస్ షోరూంను స్టోర్ హెడ్ అఖిల్ నిజామ్, మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్‌అలీతో కలిసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా స్టోర్ హెడ్ అఖిల్ మాట్లాడుతూ ఈనెల 10 నుంచి 19వ తేదీ వరకు వార్షికోత్సవం నిర్వహిస్తామని, విని యోగదారులు స్వచ్ఛత, నాణ్యతతో కూడిన బంగారం కోసం స్టోర్‌ను సందర్శించాలని కోరారు.

ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 10 : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రూపొందించిన ముసాయిదా పోలింగ్‌స్టేషన్ల జాబితాపై అభ్యంతరాలుంటే ఈనెల 12వ తేదీలోగా తెలపాలని అదనపు కలెక్టర్ బెన్ షాలమ్ రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. 12వ తేదీన అన్ని మండలాల రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవోలు నిర్వహించే సమావేశంలో అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. అభ్యంతరాలను 13న పరిష్కరించి, జిల్లా పాలనాధికారి ఆమోదం అనంతరం 17న అన్ని మండలాలు, పంచాయతీల్లో తుది జాబితా ప్రకటిస్తామన్నారు. జిల్లాలో మొత్తం 4,09,090 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీసీఈవో భాగ్యలక్ష్మి, డిప్యూటీ సీఈవో జ్యోతి, డీపీవో కృష్ణ, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి..

ధరణిలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బెన్ షాలామ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని వీసీ హాల్లో తాసీల్దార్‌తో ఫారం-6,7,8 పెండింగ్, ధరణిపై సమీక్షించారు. పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీకి ఎంపిక

నారాయణపేటలో విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, మాస్టర్, ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 10 : పంజాబ్ రాష్ట్రం లూధియనాలో ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు జరిగే 68వ ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆరు గురు క్రీడాకారులు ఎంపికయ్యారు. అండర్ - 19 విభాగం బాలబాలికలు మణికుమార్, రజియొద్దీన్, ఎండీ సమీ, వర్ష, పవిత్ర, మీనాక్షిని మంగళవారం ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ పాపిరెడ్డి, హెచ్ఎండీఏ అధ్యక్షుడు రజనీకాంత్‌రెడ్డి, హ్యాండ్‌బాల్ సెక్రెటరీ మొహమ్మ జియా వద్దీన్, బాల్‌రాజ్, అహ్మద్‌హుస్సేన్, ప్రదీప్‌కుమార్ అభినందించారు.

జాతీయస్థాయి కరాటేలో విద్యార్థుల ప్రతిభ

నారాయణపేట రూరల్, డిసెంబర్ 10 : జాతీయస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చి కథ, కుమితే విభాగంలో బంగారు, వెండి పతకాలు సాధించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా కేంద్రంలోని దేవి ఫంక్షన్ హాల్‌లో ఏబీ